## చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్

# హామీల అమలు సాధ్యమే

- బిఆర్ఎస్ కొన్ని మంచిపనులు చేసినా కొన్ని తప్పుల వల్లనే అధికారాన్ని కోల్పోయింది
- హంసతూలికల పాన్పులను ఏర్పాటు చేసినా ప్రజలు మాత్రం స్వేచ్ఛనే కోరుకుంటారు
- కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి
- అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు
- గవర్నర్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపైన శాసనసభలో చర్చ

**హైదరాబాద్, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

కొత్త ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే, ఇంకా ఏమీ అమలుకాక ముందే ప్రజలలో ఆనంద భావన కనిపిస్తోందని, వారు పంజరం నుండి బయటపడినట్టుగా భావిస్తున్నారని సిపిఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. బంగారం, హంసతూలికల పాన్పులను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు మాత్రం స్వేచ్ఛనే కోరుకుంటారన్నారు. శాసనసభ సమావేశాలు ఆరోగ్యవంతమైన, నిర్మాణ పద్ధతిలో జరగాలని, ఎంతో పవిత్రమైన సభలో మార్షల్స్ అవసరాలు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తలసరి ఆదాయంతో పాటు అనేక ర్యాంకింగ్ నంబర్ వన్ ఉన్న సౌభాగ్య తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఎందుకు వేతనాలు ఇవ్వలేక పోయారని బిఆర్ నిలదీశారు. బిఆర్ఎస్ కొన్ని మంచిపనులు చేసినప్పటికీ కొన్ని తప్పుల వల్లనే అధికారాన్ని కోల్పోయిందని, అటువంటి తప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని సూచించారు.

గవర్నర్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపైన శాసనసభలో శనివారం జరిగిన చర్చలో కూనంనేని సాంబశివ రావు పాలొన్ని ప్రసంగించారు. స్వేచ్ఛగా వాయువులు పీల్చేలా స్వేచ్ఛ తెలంగాణ కావాలని, మాట్లాడే స్వేచ్ఛను కల్పించాలన్నారు. ప్రజలతో మాట్లడకుండా మనకు మనం స్వీయ నియంత్రణ పెట్టుకుని, మనం ఎక్కడో కూర్చొని, ప్రజలు ఒక చోట ఉన్నారని, అటువంటి పాలనలో మార్పు వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన పది రోజుల



శాసనసభ సమావేశాలు క్వాలిటీ చర్చ కాదని, బడ్జెట్, బడ్జెట్ పద్దులపైన ఒకే రోజులో చర్చను పూర్తి చేశారని, గత ప్రభుత్వ తరహా కాకుండా నిబంధనల ప్రకారం, పాత సాంప్రదాయాలను కొనసాగిస్తూ సమావేశాలను నిర్వహించా లని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూచించారు. ప్రభుత్వానికి విల్ పవర్, ప్లానింగ్, చిత్తశుద్ది ఉంటే హామీల అమలు సాధ్యమేనని కూనంనేని అన్నారు. గత వైఎస్ ఇచ్చిన అనేక వాగ్దానాలు చేశారని, అప్పుడు కూడా ఇలాగే అన్నారని, ఆయన చివరకు అనుకున్న లక్షాలను చేరుకున్నారని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను పరిరక్షించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆశ, అంగన్ హమాలీలు, ఆటోడ్రైవర్ల , సమస్యలను పరిష్కరించాలని, నిరుద్యోగ నోటిఫికేషన్ నేపథ్యంలో కొత్తగా అర్హులైనవారికి కూడా అవకాశం కల్పించాలని కోరారు. హమాలీలు, అసంఘీత రంగాలకు చెందిన కార్మికలుకు కూడా పెన్షన్ ఇచ్చే పద్ధతిని ఇచ్చేందుకు ఆలోచించాలన్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పెన్షన్, కొత్త రేషన్ కార్డులను ప్రారంభించాలని, కౌలు రైతులను పరిగణలోకి తీసుకుని రైతు స్కీములను అమలు చేయాలని, ప్రతి జిల్లాలో ఐటి హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీతరామ ప్రాజెక్ట్ 18 సంవత్సరాలు అయినా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదని, ఇప్పటి వరకు ఆగిన ప్రాజెక్ట్ దశలవారిగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

### నాడు క్వాలిటీ చర్చ జరగలే..

గత ప్రభుత్వ హయాంలో శాసనస సమావేశాలు తక్కువ రోజులే నడిచాయని కూనంనేని సాంబశివరావు వివరించారు. 2019 సంవత్సరంలో 19 రోజులు, 2020లో 17 రోజులు, 2021లో 16రోజులు, 2022లో 10 రోజులు, 2023లో 11 రోజులు మాత్రమే శాసనసభ సమావేశాలు జరిగాయని వివరించారు. అందుకే మాజీ మంత్రి బిఆర్ఎస్ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి జోక్యం చేసుకుంటూ ఎన్నిక రోజులు కాదని, ఎక్కువ గంటలు సమావేశాలు జరిగాయని, క్వాలిటీ చర్చ జరిగిందని, ఒక్కో రోజు 12 నుండి 13 గంటల పాటు వర్కింగ్ హావర్స్ సమావేశాలు జరిగాయని వివరించారు. అందుకు కూనంనేని ప్రతిస్పందిస్తూ తక్కువ రోజులు జరిగిన సమావేశాలు క్వాలిటీ సమావేశాలు కావన్నారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని గత ప్రభుత్వం హయాంలో ఎన్ని రోజులు సమా వేశాలు జరిగా యని మాత్ర మే కూనం నేని చెబుతున్నా రన్నారు.

### నాది సెంటర్ బెంచ్..కమ్యూనిస్టు పార్టీ..

కాంగ్రెస్ మద్దతుతో గెలిచినప్పటికీ తానది సెంటర్ బెంచ్ (అధికార, ప్రతిపక్షం మధ్య) అని, ఇబ్బందులు వచ్చినప్పుడు ప్రభుత్వానికి చెబతానని కూనంనేని సాంబశివరావు అన్నారు. 'మీరు 65 మంది మేము 54 మంది అని' కెటిఆర్ చెప్పారని, తనను అటు వైపు(కాంగ్రెస్) వేశారని, అంటే బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్ ఒక్కటే అనే భావన కలిగేలా కెటిఆర్ చెప్పారని వివరించారు. సభ్యలందరూ కలిసి నిర్మాణ పథంలో ఉండాలన్నారు.

### రూ. లక్ష కోట్ల నిధులలో కేవలం రూ.15 వేల కోట్లే ఖర్చు..

ప్రాజెక్ట్ ఖర్చు పెడుతున్న నిధులలో కిందికి వెళ్లేది పావలా మాత్రమేనని నాటి రాజీవ్ గాంధీ చెప్పారని, ప్రస్తుతం ఆ పావల కూడా అందడం లేదని కూనంనేని సాంబశివరావు అన్నారు. రూ. ఒక లక్ష కోట్ల రూపాయాలలో కేవలం రూ.15 వేలకోట్లు మాత్రమే ప్రాజెక్ట్ ఖర్చు అవుతుందని, మిగిలిని నిదులు ఏ రూపంలో వెళ్తుందో తెలియడం లేదన్నారు. ఇటువంటివి నియంత్రించ గలిగితే డబ్బులు పెద్ద సమస్య కాదని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి చాలా రావాల్సి నిధులు ఉన్నాయని, సుమారు రూ.70వేల కోట్ల వరకు కేంద్ర బకాయిలు ఉన్నాయని తెలిపారు. అధికారంలోనికి వచ్చిన 24గంటల్లోనే ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి ఆరు గ్యారంటీల దస్త్రాంపై సంతకం చేసినట్టు ఉన్నారని, కానీ ఈలోపే శాసనసభ సమావేశాలు వచ్చి ఉంటాయన్నారు. గత ప్రభుత్వంలోని మంచిని కొనసాగిస్తూ వారి తప్పులను అర్థంచేసుకుని , సరిచేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదీ చేయలేదనేది సరైంది కాదని, ఏదో కొంత చేసిందని, వాటి ఆధారంగా ఆ తర్వాత వచ్చే ప్రభుత్వాలు వాటిని ముందుకు తీసుకెళ్లాయని తెలిపారు. నాటి పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు ప్రభుత్వం, ఎన్ చంద్రబాబు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎక్కువ కాలం కొనసాగలేదని, ఓటమిని ఒక స్ఫూర్తిగా తీసుకుని ముందు కెళ్లాలని బిఆర్ సభ్యులకు కూనంనేని హితువుపలికారు.

### ఎంఎల్ఎలను కొనుగోలు చేస్తారా? బేరసారాలు మొదలు పెడుతారా?

'మీరు' ఇంకేతంతకాలం ఉంటారో చూస్తాం.. ఈ ప్రభుత్వం ఒక సంవత్సం కూడా ఉండదనే' భాష మంచిది కాదని, ఇది తప్పు అని బిఆర్ సభ్యులకు కూనంనేని సాంబశివ రావు హితువు పలికారు. ఒక సంవత్సరం కూడా ప్రభుత్వం ఉండబోదంటే , ఇక ఎంఎల్ఎలను కొనుగోలు చేస్తారా?, బేరసారాలు మొదలు పెడుతారా? అని నిలదీశారు. ఇటువంటి పదాలు వాడడమే తప్పు అని అన్నారు. ఎన్ చంద్రబాబు, కెసిఆర్ ఓడిపోయారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచి చేస్తే ఉంటారని, లేదంటే ఓడిపోతారని చెప్పారు. తెలంగాణ ప్రజల నీతి నిజాయితిని పక్కదారి పట్టించొద్దని సూచించారు. గత పదేళ్ల కాలంలో కొనుగోలు,అమ్మకాలు, విపరీత స్థాయిలో జరిగాయని, రాజకీయ నాయకులను ఎంత మంది కొనుగోలు చేశారో, ఎంత మంది అమ్ముడుపోయారో అని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అమ్ముడుపోయిన వారిని శాసనసభకు రాకుండా ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎంపిటిసిలను కొనుగోలు చేస్తున్నారని, ఇంతపైసలు ఎక్కడి నుండి వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పౌరుషాల, పోరాట గడ్డ అని గుర్తు చేశారు.

### 0.9 శాతం ఓట్ల తేడా ఉన్నా... ప్రతిపక్షంలోనే ఉన్నాం..

2011 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ఎమ్మెల్యే కూటమికి కేవలం 0.9 శాతం ఓట్ల తేడాతే నాలుగు ఎంఎల్ఏ సీట్లు మాత్రమే తక్కువ ఉన్నప్పటికీ తాము ప్రతిపక్షంలోనే కూర్చున్నామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. అధికార, ప్రతిపక్షానికి కేవలం కేవలం 0.9 శాతం ఓట్లతేడా ఉన్నప్పటికీ తాము అధికార పక్షానికి పూర్తి మద్దతునిచ్చామని, ఐదేళ్ల పాటు ప్రభుత్వం కొనసాగేలా పూర్తి మద్దతునిచ్చామని సభలో వివరించారు. రాజకీయ క్రీడలో గెలుపోటములు సహజమని, అంతమాత్రాన కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ఎన్ని రోజులు ఉంటుందోనని చెప్పడం మంచిది కాదన్నారు. బిఆర్ ఎందుకు విఫలమైందో తప్పులను సవరించుకోవాలని, ఆత్మవిమర్శ చేసుకోవాలని హితువుపలికారు.



# 20 ఏండ్ల గోస తీర్చిన చైర్‌పర్సన్

- వర్షాకాలం వస్తే రోడ్డు అద్వానంగా మెయిన్ రోడ్డు, డ్రైనేజీలు
- ప్రజలను ఇబ్బంది పడకుండా నిర్మాణ పనులు ప్రారంభం
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికు అభినందనల వెల్లువ

**కొత్తగూడెం, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన రామవరంలో గత 20 సంవత్సరాలుగా డ్రైనేజీలు లేక చిన్నపాటి వర్షానికి మెయిన్ రోడ్డుపై నీరు నిలవడంతో ఎంతో మంది ప్రమాదాలకు గురయ్యారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్, ఆరో వార్డు కౌన్సిలర్ కాపు సీతాలక్ష్మి కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా శనివారం రామవరం ఆరో వార్డులోని మెయిన్ రోడ్‌లోని గల డ్రైనేజ్, రోడ్లు పనులను ప్రారంభించి 20 సంవత్సరాల నుంచి వర్షాకాలం వస్తే రోడ్డు అద్వానంగా ఉండి వాటర్ నిలువ ఉండి అందులో పడ్డ రోజుల నుంచి విముక్తి కలిగించారు. ప్రజలను ఇబ్బంది పడకుండా పనులు ప్రారంభించిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని రామవరం వార్డు ప్రజలతో పాటు కొత్తగూడెం ప్రజానీకం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు ధర్మరాజు, ప్రసాద్, ఏఈ సాహితి. కాంట్రాక్టర్ సుందర్ రాజ్, వార్డు పెద్దలు సత్యనారాయణ రెడ్డి, ఎండి ఖాజా భక్షి, మైను. షరీఫ్. సమీ. కూరగాయల శ్రీను, రెడ్డి, సురేందర్, ఆదిలక్ష్మి టీచర్, తాడు ఆటో యూనియన్ కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎంను ఘనంగా సత్కరించిన

# కాంగ్రెస్ నాయకులు

**కొత్తగూడెం, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

డిప్యూటీ చీఫ్ మినిస్టర్‌గా అధికారిక నూతన భవనంలోకి ప్రవేశించిన తెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని వారికి అత్యంత సన్నిహితులైన మిత్రులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో హైదరాబాదులోని నూతన భవనంలో కలిసి. శాలువాలు గజమాలతో ఘనంగా సత్కరించి పూల బొకేలు సమర్పించి. హృదయ పూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియ జేశారు. భట్టి విక్రమార్క భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తూ.. పేద వర్గాలకు, దళిత వర్గాలకు, బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూ జన రంజకమైన పరిపాలనను అందించాలని, అందుకు కావలసిన ఆరోగ్యము బలము శక్తిసామర్థ్యాలను ఆ భగవంతుడు ఎల్లప్పుడూ ప్రసాదించాలని మనస్ఫూర్తిగా



ఆకాంక్షిస్తున్నట్లు ఆచార్య డాక్టర్ మద్దెల ఈ సందర్భంగా తెలియజేశారు. భట్టి విక్రమార్కకి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన వారిలో ఆచార్య డాక్టర్ మద్దెలతో పాటు భట్టికి నిజాం కళాశాల మిత్రులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రిటైర్డ్ సింగరేణి జిఎం అందెల ఆనందరావు, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ అధినేత, ప్రముఖ గాయనీమని, గాన కోకిల ఆమని, ఆదర్శ ఫౌండేషన్ అధినేత, నిరంతర సామాజిక సేవా తత్పరులు కుసుమ భోగరాజు, సైఫాబాద్ సైన్స్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.




## జిల్లా పరిషత్ చైర్మన్ పదవి

# ఎస్టీలకు కేటాయించాలి

- కంచర్ల చంద్రశేఖర్ రావు నియామకం రద్దు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**



జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీలకు కేటాయించాలని,కంచర్ల చంద్రశేఖర్ రావు నియామకం రద్దు చేయాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం-2018 ప్రకారం జనాభా ప్రాతిపదికన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీకు రిజర్వ్ చేయబడింది.ఇంతకాలం జెడ్పీ చైర్ పర్సన్‌గా ఉన్న కోరం కనకయ్య ప్రస్తుతం ఇల్లెందు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, ఏజెన్సీ ఏరియాలో ఎస్టీ లకు రిజర్వ్ చేయబడ్డ చైర్ పర్సన్ పదవికి జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ను తాత్కాలికంగా జెడ్పీ చైర్మన్‌గా ఎంపిక చేయడం, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని. ఆదివాసీలకు దక్కిన రాజ్యాంగ హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం ప్రతి చోటా చేస్తున్నారని ఆరోపించారు. కావున రాష్ట్ర ఎన్నికల సంఘం ఏటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి మరో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని జడ్పీ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని, లేని పక్షంలో రాజ్యాంగబద్దంగా, చట్టప్రకారం ప్రభుత్వంపై న్యాయ పోరాటానికి సిద్ధమని తెలిపారు.



## అఖిల పక్ష సమావేశంలో

# పాల్గొన్న నూకల రంగారావు

**పాల్వంచ, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**



పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ లిస్టు ముసాయిదా, మార్పులు చేర్పులపై పాల్వంచ తహశీల్దారు కార్యక్రమంలో అఖిల పక్ష సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని, ఓట్ల మార్పులు, చేర్పులపై స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, ఓబిసి రూరల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, పాబోలు నాగేశ్వర రావు, ఓలపల్లి రాంబాబు, ఇమ్మన్యూల్, సీపీఐ నుండి పట్టణ అధ్యక్షుడు అడుసుమిల్లి సాయిబాబా, ముత్యాల విశ్వనాథం, వీసంసెట్టి పూర్ణ, తెలుగు దేశం నుండి కళ్యాణం లక్ష్మిపతి, సీపీఎం నుండి దొడ్డా రవి తదితరులు పాల్గొన్నారు.



# ఏరియాలో డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- భూగర్భ గనులను తీయాలి రక్షణ చర్యలను పాటించాలి
- కార్మికులకు తగిన సంఖ్యలో క్వార్టర్స్ నిర్మించాలి
- విప్లవ కార్మిక సంఘాల చక్రంలో సుత్తి గుర్తును గెలిపించాలి
- జనరల్ బాడీ సమావేశంలో జిఎల్‌బికెఎస్, ఐఎఫ్‌టియూ నాయకులు




**కొత్తగూడెం, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

సింగరేణి పరిశ్రమలో అనేక రకాలైన సమస్యలను కార్మికులు ఎదుర్కొంటున్నారని యాజమాన్యం భూగర్భ గనులలో పని స్థలాలలో రక్షణ చర్యలను కల్పించడం మానివేసిందని, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పైరవీకారులుగా మారి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనాయని తెలంగాణ గోదావరి బొగ్గు గాని కార్మిక సంఘం(జిఎల్‌బికెఎస్–




ఐఎఫ్‌టియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ సీతారామయ్య, టిజిఎల్‌బికేఎస్(ఐఎఫ్‌టియూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెంలో ఆనంద్‌గని ఓసిలో జరిగిన జనరల్ బాడీ అనంతరం వారు ప్రసంగిస్తూ ఈ నెల 27న జరిగే ఎన్నికలలో పైరవి, తొత్తు సంఘాలను తిరస్కరించాలని విప్లవ కార్మిక సంఘాల తరపున పోటీ చేస్తున్న జిఎల్‌బికేఎస్ చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో భాగంగా విప్లవ కార్మిక సంఘాల (ఐఎఫ్‌టియూ– ఐఎఫ్‌యూటి– ఏఐఎఫ్‌టియూ) ఐక్య కూటమి తరపున పోటీ చేస్తున్న చేస్తున్న జిఎల్‌బికేఎస్ చక్రంలో సుత్తి గుర్తును గెలిపించాలని వారు కోరారు.

ఈ జనరల్ బాడీకి గోదావరిలో బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కాపు కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సొమ్ముతో జలసాలు చేస్తున్నదని, బిఐఎఫ్ఆర్ నుండి సంస్థను బయటకు తెచ్చి గత 25 ఏళ్లుగా లాభాల బాటలో కార్మికులు నడిపిస్తున్నారని, ఈ లాభాలలో 49666 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించారని కార్పొరేట్ హాస్పిటల్స్‌కు, కార్పొరేట్ సంస్థలకు, బడా కాంట్రాక్టర్లకు కార్మికుల సొమ్మును చెల్లిస్తున్నారని, బావులు మూసివేసి ఉద్యోగాలు తొలగిస్తున్నారని, పరిశ్రమను సజీవ సమాధి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బొగ్గు పరిశ్రమను సజీవ సమాధి చేసి ఆస్ట్రేలియా నుండి మోడీ బినామీ అయిన అధాని బొగ్గును తనకు 30 వేల రూపాయలతో దిగుమతి చేసుకోవడం అత్యంత దుర్మార్గమైందని అన్నారు. బొగ్గు బావుల నమ్మకం విదేశీ బొగ్గు దిగుమతి, బావుల మూసివేత ఉద్యోగాల తొలగింపు లాంటి సమస్యలను పట్టించుకోని కార్మిక సంఘాల వైఖరిని ఈ ఎన్నికల్లో తిరస్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం, నిరంతరం కార్మికుల హక్కుల కోసం కొట్లాడే విప్లవ కార్మిక సంఘాలను గెలిపించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిఎల్‌బికేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సంజీవరావు, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జున రావు, కార్మికులు పాల్గొన్నారు.

# టిబిజికెఎస్‌ను గెలిపించాలి..

- ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేయాలి
- కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న బాణం గుర్తుకు ఓటేయాలి
- టిబిజికేయస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్
- ఏరియా స్టోర్స్ నందు ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్



**కొత్తగూడెం, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

టిబిజికెఎస్‌ను గెలిపించాలని, అందుకు ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేయాలని, కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న బాణం గుర్తుకు ఓటేయాలని టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ కోరారు. ఏరియా స్టోర్స్ నందు టిబిజికేయస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో ద్వార సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాం బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు, యువ ఉద్యోగులు ప్రతి ఒక్కరికి తెలుసు బిఆర్ఎస్ అనుబంధ సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొన్ని నిర్ణాయత్మకమైన హక్కులను సాధించినవి, ముఖ్యంగా కారుణ్య నియామకాలు, ఉద్యోగులకు 60 సంవత్సరాల నుండి 61 పెంపు, బదిలీ వర్కర్లకు సంవత్సరంలో 190/240 మస్టర్లు పూర్తి అయిన వెంటనే జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ ఇప్పించడం జరిగింది, గతంలో జాతీయ సంఘాలు జనరల్ మజ్దూర్గా ప్రమోషన్ రావాలంటే పది (10)సంవత్సరాలు వేచి చూడాల్సి వచ్చేది, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వచ్చిన తర్వాత ప్రమోషన్లు ఇప్పించడం సాధ్యమైందని ప్రతి ఒక్క ఉద్యోగి తెలుసు, ప్రతి కార్మికుడ్ని ఆదరించి అభిమానించి ప్రోత్సహించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి బాణం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క ఉద్యోగిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో, రీజినల్ సెక్రెటరీ కూసాన వీరభద్రం, ఫిట్ కార్యదర్శి కే.నటరాజ్, కూసన నరేందర్, డి.శ్రీనివాస్, నరేష్, శంభు కృష్ణారావు, నాగుల శంకర్, నాగేశ్వరరావు రామేశ్వర్, మోయిన్, నాగరాజు లిఖిత, సుబ్రహ్మణ్యం, వినయ్ నాయకులు, డిఎల్ఆర్ సోదరులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## కిష్టారంలో భూసేకరణపై గ్రామసభ

**సత్తుపల్లి, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం, కిష్టారం రెవిన్యూ పరిధిలోగల 36 ఎకరాల రొండు పావు గుంటల భూమిని సింగరేణి వారు భూసేకరణ నిమిత్తం నోటిఫికేషన్ ద్వారా లోగడ సేకరించారు. ఇట్టి భూసేకరణలో భాగంగా ప్రాథమిక నోటిఫికేషన్‌ను కలెక్టర్ జారీచేసారు. ఇట్టి ప్రదిమిక నోటిఫికేషన్ తరువాత తదుపరి చర్యగా భూసేకరణ చట్టాన్ని అనుసరించి గ్రామసభ నిర్వహించారు. ఎవరికైతే సర్వే నెంబర్‌లో గాని, విస్తీర్ణంలో గాని, పేరు విషయంలో గాని అభ్యంతరం తెలుపగలరని కల్లూరు ఆర్డీవో అశోక చక్రవర్తి కోరారు. సంబందిత హక్కు దార్లు కొన్ని అభ్యంతరలను ఆర్డీవో దృష్టికి తీసుకొనిరాగా వాటి రికార్డులని పరిశీలించి తగిన చర్యలు తిసుకోవడం జరిగినది. ఈ గ్రామసభలో కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, కిష్టారం సర్పంచ్ రేణుక ఈశ్వర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా తౌరియ, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, కిష్టారం గ్రామస్తులు పాల్గొన్నారు.



## బలగం శ్రీధర్‌కు పితృ వియోగం

**చుంచుపల్లి, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీ 12 వార్డు మెంబర్ బలగం శ్రీధర్ తండ్రి బలగం శ్రీరాములు(70) శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, ప్రముఖ న్యాయవాది జీవికే మనోహర్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి వారి పార్దివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిచారు. బిఆర్ఎస్ పట్టణ నాయకులు కనుకంట్ల శ్రీనివాస్, మండలి శ్రీనివాస్, రామంజనేయ కాలనీ పంచాయతీ వార్డు మెంబెర్ కొప్పురి నవతన్, మాల మహానాడు నాయకులు తుంపిరి శివ, సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు తుంపిరి రామస్వామి తదితరులు బలగం శ్రీరాములు కు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం నింపారు.



## పొంగులేటి సోదరుని కుమారుడి నిశ్చితార్థ వేడుకలు

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**హైదరాబాద్, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రవాణా, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడి నిశ్చితార్థం హైదరాబాద్‌లోని రాజ పుష్ప హౌస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, ప్రచార కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధు యాష్కి గౌడ్, విప్ బీర్ల ఐలయ్య, తదితర ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసారు.